# హమ్‌రాఉల్ అసద్ యుద్ధం ఆదారంగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన, ప్రపంచ స్థితులు మరియు తమ ఆరోగ్యం కొరకు దుఆ పిలుపు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 03.05.2024 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ ۙ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు. హమ్‌రాఉల్ అసద్ యుద్ధ ప్రస్తావన జరుగుతుండెను. ఇదే కోణంలో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఉహద్ యుద్ధం నుండి తిరుగు ప్రయాణం మరియు హమ్‌రాఉల్ అసద్ గురించి వ్రాసిన విషయాలను ప్రస్తావింతును. వారు (రజి) ఇట్లు వ్రాసిరి. ఉహద్ యుద్ధం నుండి తిరిగి వచ్చిన రాత్రి నిజంగానే భయానక రాత్రిగా గడిచెను. ఎందుకనగా ఖురైష్ సైన్యం బాహ్యంగా మక్కాకు బయలు దేరెను. కాని ముస్లింలు నిర్లక్ష్యం వహించాలనే ఉద్దేశంతో వారిలా చేసి ఉండిరనే ప్రమాదముండెను. కావున ఆ రాత్రికి మదీనాలో కాపలాకు ఏర్పాట్లు చేయబడెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇంటికి అనుచరులు ప్రత్యేక కాపలా ఏర్పాట్లు చేసిరి. ఈ ప్రమాదం కేవలం ఊహాజనితం కాదని ఉదయం తెలిసెను. ఎందుకనగా ఫజ్ర్ కంటే ముందే వారికి స.అ.స.కు ఇట్లు సమాచారమందెను. ఖురైష్ సైన్యం మదీనాకు కొన్ని మైళ్ల దూరాన బస చేసినది. ఖురైష్ నాయకులు ఇట్లు చర్చించుకుంటున్నారు. మీరు ముహమ్మద్ (స.అ.స.)ను హత్య చేయలేదు, ముస్లిం స్త్రీలను బానిసలుగా బంధించలేదు, వారి ధనమును వశపరచుకోలేదు. వారిపై మీకు విజయం లభించినను వారిని వదలి పెట్టారు. తద్వారా వారు మరల శక్తిని పొందవచ్చును. ఇప్పటికైనా ఈ అవకాశాన్ని వినియోగించుకొని తిరిగి మదీనాకు వెళ్లి ముస్లింల పునాదులను ధ్వసం చేయండి. ఇందుకు భిన్నంగా కొందరు ఇట్లన్నారు. మీకొక విజయం లభించినది, దీనితో సరిపెట్టుకొని తిరిగి (మక్కాకు) వెళ్లండి. లేనిచో ఈ విజయం కూడ ఓటమిగా మారవచ్చును. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కు ఈ విషయం తెలిసినప్పుడు వెంటనే బయలు దేరాలని ప్రకటించారు. ఉహద్‌లో పాల్గొన్న వారు తప్ప మరెవరు మాకు తోడుగా రాకూడదు. ఉహద్ వీరులు తమ గాయాలను సరిదిద్దుకొంటూ తమ యజమాని వెంట బయలు దేరిరి. 8 మైళ్ల ప్రయాణం చేసిన తర్వాత వారు స.అ.స. హమ్‌రాఉల్ అసద్‌కు చేరుకొనిరి. ఇక్కడ అగ్ని రాజేయాలని వారు స.అ.స. ఆదేశించారు. కనుక తక్షణమే 500 అగ్ని జ్వాలలు అక్కడ వెలిగినవి. అన్యారాధకుడైన నాయకుడు **మాబద్** హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో భేటి అయ్యెను. అతడు ముందుకు వెళ్లి అబూసుఫ్యాన్, ఖురైష్‌ల ఇతర నాయకులతో కలిసి

తమ మాటలతో వారి ధైర్య సాహసాలను నీరుగార్చెను. **మాబద్** మాటలతో ఎంత భయం ఏర్పడినదనగా ఖురైష్‌లు మదీనాపై దాడి చేసే సంకల్పంను వీడి మక్కా వైపు తిరిగి వెళ్లిపోయిరి.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హమ్‌రాఉల్ అసద్‌లో రెండు మూడు రోజులు బస చేసిరి. ఐదు రోజుల ప్రయాణం తర్వాత మదీనాకు తిరిగి చేరుకొనిరి. ఉహద్ యుద్ధ ఫలితం గురించి చాలా సుదీర్ఘ చర్చలు జరిగినవి. కొందరు చరిత్రకారులు దీనిని ఓటమితో పోల్చుతారు, కొందరు దీనిని ఓటమిగా పేర్కొనే బదులు అటు ఇటుగా తమ అభిప్రాయంను వెల్లడిస్తారు. కాని కొందరు దీనిని ఓటమి తర్వాత విజయంగా పేర్కొంటారు. అసలు విషయం ఏమనగా అప్పటి యుద్ధ సూత్రాలు, ఆచారం మేరకు దీనిని ఓటమి అనలేము. ఎందుకనగా అబూసుఫ్యాన్ కేవలం నినాదం చేస్తూ మైదానం నుండి బయలు దేరినప్పుడు కూడ ముస్లింలు మైదానంలో ఉండిరి. నేడు బద్ర్‌కు ప్రతీకార రోజని అబూసుఫ్యాన్ పసలేని నినాదం కూడ చేసెను. వాస్తవానికి ఇది బద్ర్‌కు ఏ విధంగా ప్రతీకారమైగును. బద్ర్‌లో అవిశ్వాసుల పెద్ద పెద్ద నాయకులను ముస్లింలు హతమార్చిరి. వారికి శత్రువుల సామాగ్రి లభించెను. 70 మంది అవిశ్వాసులు బంధించబడిరి. ఇంకా విజయులుగా ముస్లింలు బద్ర్‌లో మూడు రోజుల వరకు విడిది చేసిరి. ఇందుకు భిన్నంగా అవిశ్వాసులకు ఉహద్‌లో వీటిలోని ఏ ఒక్కటి లభించలేదు. కనుక ఇది బద్ర్‌కు ఎలా ప్రతీకారమనబడును. మొదటి దశ తర్వాత రెండవ దశలో ముస్లింలు తీవ్ర ప్రాణ నష్టాన్ని ఎదుర్కొనిరనే విషయంలో సందేహం లేదు.

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) గారిట్లు వ్రాసిరి. శాశ్వత ఫలితాల పరంగా ఉహద్ యుద్ధం ను బద్ర్ యుద్ధంతో పోల్చలేము. కాని తాత్కాలికంగా ఉహద్ యుద్ధం ముస్లింలకు తప్పక నష్టం కలిగింది. **ఒకటి:** ముస్లింల 70 మంది అమరులైనారు. వీరిలో కొందరు పెద్ద అనుచరులు కూడ ఉన్నారు. క్షతగాత్రుల సంఖ్య కూడ ఎక్కువే ఉండెను. **రెండవది:** బద్ర్ యుద్ధం ఫలితంగా భయపడిన మదీనాలోని యూదులు, దాంబికులు ఇప్పుడు కొంచెం మరింత పుంజుకొనిరి. **మూడవది:** మక్కా అవిశ్వాసులకు మరింత ధైర్యం కలిగినందున వారు మనసులో ఇట్లు ఊహించుకొనిరి. మనం బద్ర్ యుద్ధ ప్రతీకారం తీర్చుకోవడంతో పాటు మూకుమ్మడిగా దాడి చేసినచో ముస్లింలను ఓడించవచ్చును. **నాలుగవది:** సాధారణ తెగలు సైతం ఉహద్ యుద్ధం తర్వాత దాడులకు సిద్ధమగుతుండెను. అయినను బద్ర్ యుద్ధంలో ఖురైష్‌కు కలిగిన నష్టంను ఉహద్ విజయం పూరించలేదనే విషయం సత్యమైనదే.

ఉహద్ యుద్ధ నష్టం నిజంగానే ముస్లింలకు చాలా ఉపయోగపడెను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అభీష్టం, మార్గదర్శకంకు విరుద్ధంగా నడవడం వలన ఎన్నటికి విజయం, ప్రగతి లభించదనే విషయం ముస్లింలకు స్పష్టమైనది. మదీనాలోనే ఉండాలని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ అభిప్రాయం తెలిపి, దీని గురించి తమ ఒక స్వప్నంను వినిపించిరి. కాని బయటకు వెళ్లి యుద్ధం చేయాలని ముస్లింలు పట్టుబట్టిరి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లింలను ఉహద్ యుద్ధంలో ఒక పర్వత సందులో నియమించి దీనిని విడిచి పెట్టకూడదని గట్టిగా ఆదేశించిరి. కాని వారు శత్రువుల యుద్ధ సామాగ్రి కొరకు ఆయా పర్వత సందును విడిచి పెట్టిరి. కావున ఉహద్ పరాజయం ఒక రకంగా బాధ కలిగించినను మరో రకంగా ముస్లింలకు చాలా గొప్ప

గుణపాఠం నేర్పించెను.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహ్మహుల్లాహు తఆలా తమ ఒక ఉపన్యాసంలో ఉహద్ యుద్ధం తర్వాతి సంఘటనలను విశ్లేషిస్తూ కొన్ని విషయాలను ఇట్లు సూచించిరి. (1) పరాజయ భావం ను ముస్లింల నుండి దూరం చేయుటకు ఇంతకు మించిన మరో మార్గం లేకుండెను. (2) నవయువకులు, క్రొత్త యుద్ధ వీరులను తమ వెంట వచ్చుటకు అనుమతించనందున తమకు అల్లాహ్ తఆలాపైననే అసలు నమ్మకముందని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నిరూపించిరి. (3) ఉహద్ యుద్ధంలో వెనుకడుగు వేసిన తమ అనుచరులను ఈ విధంగా ప్రోత్సహించి, వారిపై పూర్తి నమ్మకంను ప్రదర్శించారు. (4) మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ వంద శాతం నమ్మకం ఏదో మనోభావాలకు తలొగ్గినది కాదు. ఉహద్ యుద్ధం తర్వాత రెండవ రోజే శత్రువును వెంబడించుటకు తీసుకున్న నిర్ణయం తమ అనుచరులపై ఎంత గొప్ప ఉపకారమనగా ఇంతకుముందు ఏ సైన్యాధికారి తమ సైన్యం పై చేయలేదు. వారి గాయపడిన పాత్రకు తక్షణమే సంపూర్ణ స్వస్థత అందించిరి. **అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదిన్ వఅలా ఆలి ముహమ్మదిన్ వబారిక్ వసల్లిమ్ ఇన్నక హమీదుమ్మజీద్.** (5) మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకున్న ఈ నిర్ణయం ఏదో మానసిక లేదా వ్యవహారిక నిర్ణయం కాక సైనిక పరంగా ఎంతో గొప్పగా ఉపయోగపడెను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కేవలం తమ వివేకం, ప్రణాళిక ద్వారా అనేక గొప్ప ప్రయోజనాలను అందించారు. వారు (రహ్మ) ఇట్లు తెలిపిరి. మహా ప్రవక్త యుద్ధాలను పరిశీలించినచో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అత్యుత్తమ, సాటిలేని ప్రతిభ, సామర్థ్యాలపై కూడ ఆశ్చర్యకర అవగాహన కలుగుతుంది. కాని మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మొదటి, చివరి స్థాయి ఒక యుద్ధ నిపుణుడిగా కాక ఒక ప్రవర్తనల, ఆధ్యాత్మిక నాయకునిగా ఉండెను. వారి చేతిలో ప్రవర్తనల పరిపూర్ణత పతాకం పెట్టబడెను. ఉత్తమోత్తమ ప్రవర్తనల పతాకంను ఉన్నత శిఖరానికి చేర్చడానికి వారు నిమగ్నమైన గొప్ప కృషి ఎన్నటికి అంతం కాని కృషి. యుద్ధ పరిస్థితులలో కొనసాగిన విధంగానే శాంతి భద్రతల రోజులలో కూడ కొనసాగెను.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఇట్లు తెలిపిరి. ఉహద్ యుద్ధం హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సత్యంనకు ఒక అద్భుత సంకేతంగా నిలిచెను. ఈ యుద్ధంలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం మొదట ముస్లింలకు సఫలం లభించెను, అనంతరం వారి స.అ.స. చిన్నాన యుద్ధంలో అమరులైరి. యుద్ధం మొదట్లోనే అవిశ్వాసుల పతాకం పట్టుకున్న వ్యక్తి హతమయ్యెను. అనంతరం వారి స.అ.స. భవిష్యవాణి మేరకే వారు స.అ.స. కూడ గాయపడిరి. ఇంకా అనేక మంది అనుచరులు అమరులైరి. ఇంతే కాక ముస్లింలు చరిత్రలో ఎక్కడా కనిపించని వినమ్రత, విశ్వాసంను ప్రదర్శించు అవకాశం పొందిరి.

ఉహద్ యుద్ధం తర్వాతి తక్షణ పరిస్థితులు మరియు హమ్రాఉల్ అసద్ యుద్ధ సంఘటనల ప్రస్తావన ఇంతటితో ముగిసినది.

హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. ప్రపంచ పరిస్థితులు, ముస్లింల స్థితి, పాలస్తీనా గురించి దుఆలు చేయాలని నేను సూచిస్తూనే ఉంటాను. కొంత కాలం వరకు

కాల్పుల విరమణ కొనసాగాలని బాహ్యంగా కొన్ని వర్గాల ద్వారా అభిప్రాయం ఏర్పడుతుంది. ఇలా జరిగినను పాలస్తీనీయులపై హింస ఆగదని పరిస్థితుల ద్వారా కనిపిస్తుంది. కావున చాలా దుఆలు చేయవలసిన అవసరమున్నది. పాలస్తీనీయులు కూడ అల్లాహ్ తఆలా వైపు మోకరిల్లుటకు అల్లాహ్ తఆలా వారిని అనుగ్రహించుగాక! ఈ పరిస్థితులలో అల్లాహ్ తఆలా ఈ అహంకారుల గర్వంను అంతమొందించుటకు తగిన ఏర్పాట్లు చేశాడని ఇప్పుడు తెలుస్తుంది. ఈ పని ఎప్పుడు పూర్తి అగుతుందో అల్లాహ్‌కే మంచిగా తెలుసు. సారాంశమేమనగా ఇప్పుడు ఈ అహంకారం అంతమవడం మొదలైనది. వీరి మధ్య నుండే వీరి వ్యతిరేకులు తలెత్తడం మొదలైనారు. అమెరికాలో కూడ ప్రతిఘటన మొదలైనది. ఈ ప్రతిఘటనను అణచివేయడానికి ఇప్పుడు వీరు శక్తిని ఉపయోగిస్తున్నారు. అయినను ఈ అల్లర్లు పెరుగుతున్నవి. తాత్కాలికంగా నిలిచిపోయినను మరల ఇవి అధికమగును. ప్రపంచ పెద్ద శక్తులకు అల్లాహ్ తఆలా సత్బుద్ధి ప్రసాదించుగాక! వారు న్యాయంగా వ్యవహరింతురు గాక! వీరి సూత్రాలు తమ కొరకు ఒక విధంగా ఉండగా ఇతరుల కొరకు మరో విధంగా ఉంటాయి. ఇదే విషయం తర్వాత ఒక శక్తిగా ఏర్పడి యు.ఎన్. నిర్వీర్యమయ్యే అవకాశమున్నది.

ఖుత్బా చివరలో సయ్యద్నా హజ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ దయాగుణంతో తమ ఆరోగ్యం గురించి జమాఅత్ సభ్యులకు తెలుపుతు ఇట్లనిరి. నేడు నేను తెలుపదలచిన రెండవ దుఆ నా గురించియే. కొంత కాలం నుండి నాకు గెండు *valve* (కవాటం)లో ఇబ్బంది ఉండెను. వైద్యులు శస్త్ర చికిత్స చేయాలని సూచించేవారు. కాని నేను దాటవేస్తూ వస్తుంటిని. ఇప్పుడు వచ్చిన దశ ఏ విధంగా ఉన్నదనగా ఇంకా మరింత నిరీక్షణ మంచిది కాదని వైద్యులు స్పష్టం చేశారు. కావున వారి సూచన మేరకు కొద్ది రోజుల క్రితం *valve* (కవాటం) మార్పిడి చికిత్స జరిగినది. ఇప్పుడు స్వస్థత కలిగినది. అల్‌హందులిల్లాహ్. ఇదే కారణం అనగా వలన వైద్యుల సూచనల మేరకు నేను కొన్ని రోజుల వరకు నేను మస్జిద్‌నకు రాలేక పోయాను. వైద్యపరంగా కావలసిన చికిత్స ఇప్పుడు అల్లాహ్ తఆలా కృపానుసారం సఫలమైనదని వైద్యులు అంటున్నారు. అల్లాహ్ తఆలా నాకు ఎంత జీవితం ప్రసాదించునో క్రియాశీలక జీవితం ప్రసాదించాలని దుఆ చేయండి. ఆమీన్

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ ـ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا ـ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ ـ وَنَشْهَدُ اَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ ـ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰهُ! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِى الْقُرْبٰى وَيَنْهٰى عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ ـ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ـ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ ـ

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*